శ్రీరస్తు.

సూంటి- రంగయ్యాకవిచే రచియింపఁబడిన-

శ్రీకన్యకాపరమేశ్వరీదండకము.

దంపూరు- వెంకటసుబ్బాశాస్త్రులవారిచేత

పరిష్కరింపఁబడి.


భువనగిరి ॥ రంగయ్య శెట్టిగారి.

జ్ఞానసూర్యోదయమనే- స్వకీయముద్రాక్ష

రశాలయందచ్చుపూర్పించి.

౧౮౭౮-సం ॥ ఫిబ్రవరి నెలం తేదిన

ప్రకటింపఁబడియె.



శ్రీరస్తు.

శ్రీకన్యకాపరమేశ్వరీదండకము.

శ్రీమన్మహావాసవాంబా జగన్మోహనాకారబింబా త్రిలోకావలంబా
సదా కన్యకాంబా లసచ్చారుహేమాంబరాడంబరా బాలసౌందర్యరత్నాకరీ
భూచరీ ఖేచరీ శాంభవీ యోగముద్రాన్వితా దేవి యష్టాక్షరీమంత్రరాజస్వ
రూపీ జగన్మాతయో సత్యసంధా జగత్పూజ్యలీలావతీ కన్య పెన్గొండ శ్రీపట్టణా
ధీశ్వరీ యద్వయా సేవ్య మోక్షప్రదా సాధ్వి రాజద్వివేకామృతా బాలచం
ద్రాననా నారూపలావణ్య తారుణ్య కారుణ్య సంభూత సౌభాగ్య సాంబ్రాజ్యధౌ
రేయ లక్ష్మీ దయాంభోనిధీ దైవచూడామణీ బంధు చింతామణీ గోత్రరత్నాధురీ
ణామణీ నీమణీ కన్యకాంబా పగాశక్తిసద్భక్తహృత్పద్మభృంగీ సదాభక్తకల్ప
ద్రుమవల్లీమతల్లీ మదిన్నీదు పాదారవిందంబులున్ మిమ్మి సాష్టాంగమర్పింపగా వే
ర్వకంచు న్నాదగన్నీదు హస్తారవిందంబులున్నాదు మస్తంబునం దుంచి రక్షించు
మీనీదు చారిత్రమే నాంధ్రభాషన్ దగన్ బెద్దపూదండమై యొప్పగా దండకం
బిప్పుడున్ జెప్పగా బూనితిన్ శబ్దసాంగత్యముల్ గల్గి నిర్విఘ్న మొందంగను
క్కంటికింబట్టివై యొప్పు ముక్కంటిపంతుల్ వెసన్ మెచ్చయా వేల్పునం
గొల్చెదన్ దమ్మిమాలాలుకున్ మ్రొక్కెదన్ జాలయాయిర్వురున్నాదు హృ
త్పద్మమందుం బ్రవేశించియుక్తుల్ దగన్ బల్కగా జేయగా నిట్టులే జెప్పె
దన్ - నైమిశారణ్యమందున్న యా వైశ్యమౌనుల్ దగం గూడి మద్వంశయుత్ప
త్తి శ్రీకన్యకాంబావతారప్రకారంబులెట్లంచు సంప్రశ్నముం జేయ సాలంకు
డన్మౌనివక్త్రణముం జేసెనీ వైశ్యవంశక్రమంబెట్టులన్నన్ దగన్ బ్రహ్మకుం
దక్షిణోరుప్రదేశంబునం దుద్భవంబంది రేఖ్యాటపద్మాల్గురుం బూరుషు
ల్ వామయూరుప్రదేశంబునందట్ల స్త్రీలుద్భవంబంది రా పూరుషుల్ స్త్రీ
లునుం వారిలో వారె దాంపత్యముల్ బొందియొప్పారువారెందరో నన్ని
గోత్రంబులం బద్మజుండప్పుడే గల్గగా జేసి తాయూరుజుల్ యార్యులుం వై
శ్యులంచున్ మరింగొన్ని నామంబులుం గల్గగా జేసి లోకంబులందున్ బ్రసి
ద్ధంబు బొందింపగా నోపుణాలున్నై పుణాలుం మీరి భూలోకమందంతటన్ బ్ర

హ్మయాజ్ఞానుసారంబుగానుండి వారందరుంగూడి యోచించి యీమర్త్యలో
కంబునం దెన్ని నాళ్లుండిననిష్ఫలంబేకదాయంచు ఋష్యాశ్రమంబుల్
దగంజేరి భోగంబులన్ మానికాయంబులంశోషణంబందగా ద్వంద్వదుఃఖం
బులన్ సైచి యాఘోరజాటిం గూచిన్ బల్ నిష్ఠతోడం దపంబుల్ దగంజేసి
యాస్వామి సాన్నిధ్యమున్ జేరగాఁగోరు వారిన్ని గావారులం జూచి శంభుం
డు రక్షించగా నిచ్ఛఁగోరి మీయిష్టముల్సెప్పుడన్నన్ దగన్ వారు సాలో
క్యసామీప్యముల్ గోరగా దేవదేవుండు వందారుమందారుఁడౌ రుద్రుఁడున్
వారియిష్టంబులం బూర్తిఁ నొందించగా నంత సంతుష్టులై మించి యాదేవుసా
న్నిధ్యమందుండగా గొంతకాలంబు నీరీతినిం నాగనాపిష్ణుభక్తాగ్రగణ్యుం
డు యా బ్రహ్మపుత్రుండునౌ నారదుండున్ దగన్ వచ్చి యాశంభునిం గాంచి సే
వించి కాత్యాయనీ సేవ సేయన్ మదిం గోరి యాదేవియున్నట్టి యంతఃపురం
బొప్పగాఁ బోవుచున్నండ వారించుచున్నట్టి వాణిజ్యులం జూచి మీరల్ దగన్
శంభుకారుణ్యముం బొంది సాలోక్య సామీప్యముల్ జెంది గర్వించియున్నా
రు మీకిం భూలోకవాసంబు సిద్ధించు బొండంచు శాపంబునున్నిచ్చె యచ్చో
టునుం బాసి యాదక్షునిం జేరదక్షుండు నున్న ఘ్యార్ఘపాద్యాదులున్నిచ్చి ప్రాం
జల్ దగన్ జేసియో నారదా నాదుభాగ్యుండ్ల నల్లుండ్రనం జూచితే తెల్ప మా
వారివృత్తాంతముల్ కోటగా దెల్పుమన్నంత నానారదుండున్ దగన్ బల్కె
నిట్లంచు వారున్నచోట్లెల్ల గన్నాను చన్నాను విన్నాను తేవంబుగానుండియు
న్నారు మాతల్లి దండ్రుల్ దగన్ రాని దేవింతగాకింతకంటెన్ మరేమైననున్
లేదటంచున్ దగన్ బల్కి రంచున్ విసంబల్కె యానారదుండే గగాదక్షపత్నీ
మణీభక్తరాసీక్షిం నీలాగునం బల్కె నేస్త్రీలకున్నట్టివారిండ్లలోనుండు భా
గ్యంబులెవ్వైన నిస్సారమైయుండు గాతల్లి గారింట్లలోనుండు శౌకంబులై
నం సుధాకల్పమై యొప్పుగా మెప్పుగానుండు మీరిప్పుడున్ బట్టుపీతాంబరంబు
ల్ ఝరీచీరలుం గోటుజల్తారు వస్త్రంబులుం స్వర్ణరత్నాదిభూషా విశేషం
బులుం గొంచు వారిండ్లకున్నేగి వారింపగన్ దృప్తిబొందించి రమ్మన్నయా
దక్షుడున్ బోయి దాపుత్రికాతృప్తిబొందించుచున్ రౌప్య ధాత్రీధరావా
సముం జేరి మున్నున్న భూతేశునిం గాంచి తాముందు నిచ్చున్న భాషింపమన్నం
దగన్ బన్నగాధీశ భూషున్ విలోకించి భూషించుటల్ మాని దూషించగా
గూని ద్వేషంబు రోషంబునుం బొంది ఈభిక్షుగాడే పిశాచాధినాథుండనీగో

త్రహీనుండు నీతల్లిదండ్రుల్ దగఁ లేని వాడిప్డు భాషించి మన్నించఁగా నే
మి మన్నింపకున్నందగఁ దానిచే నాకుహీనత్వ మేమంచు కాత్యాయనీవాస
ముఁ జేరి మానంబునఁ నిల్వఁగాఁ దండ్రి నిఁ జూచి తాదిగ్గనఁ లేచి పాదంబు
లుం నంటి సాష్టాంగముల్ జేశి నిల్చున్న యాగౌరి నీక్షించి మీయింట నిల్చి
న్న పాపంబు సిద్ధించు నంచుఁ గుఱింగొన్ని కాఠిన్య మామాటలుం బల్కియు
చ్చోట తానిల్వకే తేరగా గౌరి తాఖిన్న మైయుండెనంతన్మఱింగొన్ని నాళ్లి
ట్లుపోవంగ యాబ్రహ్మ పుత్రుండు శ్రీ పుండరీకాత్మభక్తుండు నౌనారమం డే
గి దాక్షాయణింజూచి మీతల్లిదండ్రుల్ దగఁ యాగముం జేయుచున్నారు
మీబంధువర్గంబు లల్లుండ్రు కూతుండ్లు నుం జేరియున్నారటంచుఁ బ్రియం
బొప్పగా బల్కఁ దానేగగా నంత కాత్యాయనీదేవి యాభర్గు సాన్నిధ్యముఁ
జేరి తత్పాదపద్మంబులన్ వ్రాలి దాపిన్నవం బొప్పగా పించె పోదేవ మాతల్లి
దండ్రుల్ మహానిష్ఠతో యజ్ఞముఁ జేయఁగా బూని నారంచు నే నింటి మీతో
దగఁ గూడి యజ్ఞంబుఁ జూడంగఁ బో నిశ్చయం బంది మిమ్మిప్డు పుఁ బిల్వగా వచ్చి
తిఁ లెండు లెండంచు ప్రార్థింప నచ్చోటికిం బోవగా రీతిగాదింక నీయాసల
ట్లుండగా పల్కుప్డంచు నే జెప్పగా నేలపి ఘ్నుశునిం ముందుగా బంచి యాకన్య
నీ వేగ సంతుష్టి నిం బొందిరమ్మంచు నీశానుడుం బల్కగా నంది పై నెక్కి యా దే
వి తా నేగి దక్షాధ్వరస్థానముఁ జేరి యా పావమానుండంబు చెంతఁ వర్గ
మొప్పియున్నట్టి యా పంబు సామీప్యముం బొప్పగా నిల్చి యున్నంతటఁ దల్లి
దండ్రుల్ గఁ దోడబుట్టుల్ మఱిఁ బంధువర్గంబులుం బిల్చి మాటాడకున్నంతగా
చింతతో పాదపంకేరుహాంగుష్ఠముఁ ధాత్రిపై వ్రాయుచుఁ మించు శోకాగ్ని
చేగుంది యీ దేహమింకేల యీతల్లి నిండం త్రి నిం బంధు వర్గంబు సంగూడి
యుండంగ నే గోరగా నేల నా ప్రాణనాథుండు మున్నెప్పగా జెప్పె నచ్చోటికిం
బోవరాదంచు యా మాటలాలించకే నిట్లు పుట్టింటికిం బోయి యించాశ చేవచ్చి
భంగంబునుం బొందితిం దైవకారుణ్య మిట్లున్న నేమందు నా స్వామి పాదార
విందద్వయం జేరి యేమందునఁ బల్కుదుం దేవదేవుం జగన్నాథు కందర్పభ
స్మాపలిప్తాంగు డా స్వామి నేలాగునం జూతు నా దేవు కోటీర చందుండు యా గం
గనఁ జూచి తా నవ్వునో యంచు శంకింతునంచాత్మలో నెంచి యేనింన చ్చో
టికిం బోవగా నోప నీ యజ్ఞకుండంబులో ప్రజ్వల జ్వాల లం మింపు యా జా

వేదుం బ్రవేశించియీదేహమాయగ్ని కపిలాంతునంచుఁ గాదింజాలరోషం
బు విస్తారమై మించగాచిత్తమందుఁ భవుఁ జేరి యాయగ్ని కుండంబు
లోఁజొచ్చి దేహంబు యజ్ఞాశుకపిలించగాజూచి యానంది కేశుండు దాబో
యి కాత్యాయనీదేవి వృత్తాంతమెల్లఁ దగఁ దారుద్రుతోఁ బల్కనారుద్రుఁ డా
జ్యాహుతింమందు వైశ్వానరుంబోలి దీపించి కోపాగ్ని చేబుట్టు తాపంబుచే
మించు స్వేదంబునఁ వీరభద్రుండగఁ బుట్టగా జేయ నావీరభద్రుండునీ
శేషలోకంబులంనీరుగావింతు సప్తాబ్ధులింకింపగా జేతు నన్నిప్పుడుఁ బుట్ట
గా జేయు కార్యంబు లేమన్న దక్షాధ్వరంబుఁ బ్రవేశించినీవిధ్వంసమాదక్షునుఁ
జేయుయజ్ఞంబువిఘ్నంబుగావించియాదక్షునింశిక్షింపుం జేశిరమ్మంచునీశా
సనముఁ బల్కగాలేచియావీరభద్రుండు సుంయున్నదక్షుండు దానొప్పగా జేయు
చున్నట్టియజ్ఞంబులోఁజొచ్చియాదక్షుశిక్షించితన్మస్తకంబుంద్రుంచిచూర్ణం
బుగావించి విఘ్నేశునింరూపుమాపించి యుచ్చోటపతిల్లునింద్రాదిదేవా
ఘముల్ సేనలుంగూడి గానంగనింభీతులై పోఁగా భండనంబొప్పగావించి
యాభూమినిమోయుచున్నట్టికూర్మంబు నాగేంద్రుఁడుఁ సూకరాధీశు
డుఁ బ్రమ్మొగ్గగాబిట్టుగాబెట్టుగాపచ్చనాదేవసేనఁ విదారించి వేదండతండం
బులంగూల్చివేవేగపైమించినేతెంచునా ఘోటకానీకముం ద్రుంచిరథ్యంబు
లంగూల్చి వేస్యందనంబుల్ ధరన్వ్రాలగాజేసియత్యంత ఘోరంబుగాయుద్ధ
ముంజేశితానోశి వేగంబునన్వచ్చి కైలాసనాథున్ని రక్షించిపోబోయియజ్ఞం
బువిఘ్నంబుగా జేశిదక్షుఁ విదారించి వేపచ్చితంబుచుఁ దగఁ బల్కయావా
ర్తఁ లాలించి దాశాంతుడై వేగకోపంబునంబుట్టు తాపంబుచేనైన స్వేదంబు
నంమద్భవుండైనయావీరభద్రుంగెకశాంతుగాపించి నామీదచారిత్రమే
మన్నదాక్షాయణీ దేవితాపియుయ్యంబునఁ హోమకుండంబులోఁజొచ్చి
యాదేహముఁ మాని శైలాద్రికిఁ బుత్రియై మేనకాదేవిగర్భంబునఁ బా
ర్వతీనామధేయంబునఁ బుట్టిశంభునింగూర్చి నేమంబుతోఁ దక్షతపంబొ
ప్పగాజేయుచున్నంతనాశ్చర్యకు పారాసయుంజెందగా దేవసంఘంబులుం
మానిబృందంబులుంగూడియాపార్వతీదేవినింశంభునింగూర్చి పెండ్లొప్పగా
వింఫుచున్నట్టికాలంబులోలోకసంపదన్న యాబ్రహ్మశౌఘుంబులుంతత్రి
యుల్ శూద్రమలేతెంచియా వేషకల్ జూచుచుండంగ యావైశ్యులుంరాకకై

లాసమందొప్పగానుండుటల్ జూచి శ్రీశుండు కోపించి యావైశ్యులం జూచి
భూలోకమందుద్భవంబందియుండుండు మీరంచు యానారదుండు గాదగమ్ము
న్నె శాపంబు మీకిచ్చి యున్నాడు యాశాపముగా ద్రోపుగా రాదు మీరల్ వగ
ల్మాని యామధ్యలోకంబులోనుండుడంచొప్పగా బల్కు యానాతలాలిం
చి వారందరుం గాఖిన్నులై యున్న యావైశ్యసంఘంబులన్నీశుపాన్నిధ్యముగా
జేరగా బంచిదోడ్తోడదానేగి ముక్కంటితో వారుముగా బొందియున్నట్టియా
శాపవృత్తాంతముగా దెల్పగా శంకరుండప్పు వీరిందరగా బ్రార్థనల్చేయగా నేల
నేవీరివాంఛల్ని మేషంబులో దప్పిపో జేసెదగా జూడు మోపద్మనాభా యటం
చుగా దగా బల్కి స్వర్గంబులోనుండు యాకామధేన్వాము కర్ణంబున న్వై
శ్యులం జొచ్చి రమ్మన్న వారందరాలాగునన్ దూరి రామూయచే ముందుభూ
లోకమందుండునట్లుండగా స్వప్నముల్గన్న యట్లైదగా వారలా మధ్య లోకం
బునందుండగా సమ్మతింపంగ పంకేజనాభుండు పర్ణోద్భవుం జూచి వీరొప్పగా
నుండనిమ్మా పురంబుల్గన్నీ పునిర్మాణముగా సేయుమన్నంతయా ధాతశ్చం
గారముల్మించగా నెప్పుగా మెప్పుగా పట్టణంబుల్పదున్నెన్మిదిం వేగనిర్మిం
చి పేళ్లొప్పగా వాటికింజాలగల్పించె నిట్లంచు యా - ధాన్యపట్ణంబునుం - వీరప
ట్ణంబునుం - భీమపట్ణంబు - పాంచాలపట్ణంబునుం - పాలకోల్ - ఘంటపాలం
బు - యావీరనారాయణంబుగా - దగా వీరపట్ణంబునుం - డెందలూరుం - శివా
ఖ్యం ప్రసిద్ధింపగం గాంచపట్ణంబు - నీలాపురిగా - జాలహాలాపురిగా - వజ్రి
వ్రోలంబు - వేలూరు - వైశాఖునువ్పట్ణం - బొప్పుకాళింగపట్ణంబు - పెన్గొం
డ - కాంచీపురంబుగా దగం జేసి - యావైశ్యులం వాటిలోనుండుడీ మీరలంచొ
ప్పగా నాజ్ఞగావింపగా వారలందుండ నాలోకృత త్రేతలుం ద్వాపరంబుగా జన
న్నంతలో కల్యుగంబందు పెన్గొండపట్ణంబులో కుసుమసెట్టెంచు నుంగుస్మగంధీ
యనన్నొప్పు నాదంపతుల్జాల భాగ్యంబు చేనుంచి సంతానముగా లేకవారొ
ప్పగా దేవతారాధనంబుల్దగా కన్యకాదాన గోదాన భూదానముల్చేయుచు
న్నిత్యముగా స్నానసంధ్యాద్యనుష్టానముల్సేయుచుగా సత్కులాచార్యుడా భా
స్కరాచార్యవర్యుగా విలోకించి మాసంతతిని భాగ్య లీలోకమందేకడం లేర
టంచొప్పగా బల్కయా వాతలాలించి యాచార్యవర్యుండు కోటీశ్వరుల్మీరు
మీకేదు రాలాపముల్బల్కగా కారణం బేమి యీకేమిటందుక్కవ్వా జెప్పుడ

స్నంతలోవారుసంతానముఁ లేనిభాగ్యంబునుంసంపద్గల్లలగానేల సంతా
నరాహిత్యసంసారముఁ సేయగానేలసన్యాసముఁబొందమేలంచునీవింత
చేచాలసంతాపముఁబొంది యున్నారమంచొప్పగా బెక్కగావారిదౌచింత
వారించివేవారిచేపుత్రకామేష్టిసేయింపగానంత శ్రీ వాస వాంబా విరూ
పాక్షులకుఁపుత్రికాపుత్రులాకుసుమగంధిలసద్గర్భ మందుద్భవంబందగా వా
రలానందముంబొంది ప్రేమంబుతోగొన్ని యబ్దంబులుంబెంచిలోకంబులో
మంచిబుద్ధుల్గఁగల్గువిద్యాభివృద్ధిఁగదాయంచు పాధ్యాయులంబిల్వగాబం
చియాపుత్రికాపుత్రులంజాల నపిఁంచిసద్విద్య లన్నేర్పఁడన్నంతలోనొజ్జ
లుంగుజ్జువేల్పుఁదగంగూడిఁ యారాధనంబొప్పగావించిదోత్తోడపంచాక్ష
రీమంత్రరాజోపదేశంబునుంజేసిఁ ద్యల్గనేర్పఁగావారు సద్బుద్ధిచేవిద్యల
న్నేర్చుఁచుండంగనకాలమందొప్పగాకన్యకాదేవికిఁయౌవనంబొప్పి రేవె
ల్గుతో సాటిన్గా మోము చెల్వొందగా కోమలంబైన మైచాయ జాంబూనద
చ్ఛాయనున్మించియొప్పంగనకాలమందొప్పగావిష్ణు వర్ధనాఖ్యుడఁరాజ
చంద్రుండుదా రాజమాహేంద్రపట్టంబునున్నేలుచుఁ రాజరాజై ధరన్జా
లపేరొందిశస్త్రాస్త్రవిద్యల్వడిన్నేర్చిఁశౌర్యంబవార్యంబుగా చాలదీపిం
చిహస్త్యశ్వ పాదాతముల్ స్యందనంబుల్వడింగూడి రాచాలశస్త్రాస్త్ర
ముల్దాల్చిశీఘ్రంబుగాదేశ దేశంబులంగెల్చుచుంబోయి పెన్గొండపట్టం
బుచుట్టుంపగన్ దండునుంనిల్పి యుద్ధంబుసేయంగదాగోరి యున్నంతనా
వైశ్యపట్టంబునందుడు వారందరుంభీతిచే గుంది యావిష్ణువర్ధనాఖ్యరాజేం
ద్రుతోసంధిగావించి వేకోటినిష్కంబులుం మాంచిరత్నంబులుంమౌక్తికా
హారముల్పట్టుపీతాంబరంబుల్జరీపాగలపిఁంపగా నంత సంతోషముఁబొంది
యారాజుయచోటనొప్పారుచున్నట్టియాశహ్వగేవాలయంబందుగూర్చుఁ
న్న యారాజరాజేంద్రునింజూడగా వైశ్యకాంతామణుల్ వచ్చి రందొ
ప్పగా వాసవాంబాలసద్దేహకాంతుల్ నిరీక్షించి రంగొప్ప బంగారముఁ
మించిశృంగారమై యున్న దీభామ సౌందర్యముఁ జూడగా మోహముం
బుట్టెనీలేమడా బ్రహ్మజుండెట్లు పుట్టించెనో దీని గంభీరముం జూడదంభో
ళిబూను జంభారి సౌధంబునన్ రంగుగానుండు రంభా సమంబైనదీచం
దమీయండ మేమంచయానందనుంగాన మాచందమామన్నగుమ్మోము

శ్రీరౌరయంచుం గామదిం జాల మోహంబునం బొందగా నంతలో మన్మథుం డేపు
దీపింపగా బుష్పబాణంబులం దాప మొందింప సంతాపముం బొంది యారా
జు దానిట్టులంచుం గాది న్నెం చెనీ లేమ నామందిరం బొప్పగా జేరి నాతోడ మా
టాడునో నన్ను మన్నించి నాకోర్కె లీడేర్చునో లేక మోహాబ్ధిలో ముంచునో
నేఁడు నీ బాలపై జాల మోహంబునం జెంది జాలంబునం జిక్కు మీనంబు చం
దంబునం గానసూనాస్త్ర జాలంబులో జిక్కితిం కెట్టులే బోవు నంచుం దగన్
మంత్రి నిం జేరి తానిట్టులం జెప్పగా బల్కె నీ రాజబింబాస్యపై మోహముం
బొంచెనీ వెగియేరీతి నైనం దగం బల్కి యా భామనం బెండ్లియా నట్టుగా జేయు
మన్నంత యా మంత్రి వేగంబునం బోయి యా కుసుమసెట్టిం దగం గాంచి యిట్లం
చు దా పన్నపం బొప్పగా పించెనో వైశ్యవంశాబ్ధిరాకాసుధా ధాము నీ పుత్రికా
రత్నముం బావివాహంబుగా గోరి యున్నాడు మా రాజు నీ భాగ్య మేమంచు వ
ర్ణింపగా నేర్తు నీ ధాత్రిం దా నేకచక్రంబుగా నేలు రాజల్లుఁడై నీకు రాజిల్ల
గా గ్రాలెతో ల్పెము సందేహ పుణ్యంబులుం జేసి యున్నాడవో నీవు నేనొప్పగా
నాడు వాక్యంబు లాలించి ప్రత్యుత్తరంబుల్దగం బల్కు మన్నంత యా సెట్టి చెం
ద్రుండునుం వైశ్యుఁ డంబాడ యో మంచి యా మంత్రితో గూడ నౌనట్టుగా బల్కె
నో మంత్రివర్యా మహాత్మా కృతార్థా దగం బల్కు మీ రాజుతో నీవునుం బో
యి యిచ్చేము గాకన్న నిచ్చేము గాకింతకం టేమి యింకన్ లేదటంచొప్పగా బ
ల్కి రంచీవునుం జెప్పు మన్నంత నా వార్తలాలించి యా మంత్రి యుం దప్పితా
రాజునుం జూచి యా మాటలుం చేటమౌనట్లుగా దెల్ప గా జేంద్రుఁ డానంద
ముం జెందితా సేనతోడన్ స్వకీయంబు నై యొప్పు పట్టంబునై నట్టి యా రాజ
మాహేంద్రముం జేరి దేవేంద్రునిం బోలి భోగంబులం బొంది రాజ్యంబు పా
లించుచున్నుండెఁ గా, లప నొప్పగా మర్త్యలోకంబునం దున్న యా వైశ్య
పట్టంబులం దుండు నాయూరువుల్ యొక్క చోగూడి లోకంబులో క్షత్రియు
ల్పాపవిత్తుల్దగన్ వారితో బెన్మి యాశపి ఘాఘుంబులం గూడి నట్లౌను గానన్ దగ
న్ రాజుకుం గన్యకారత్నమున్ నిష్వగా రాదు గాయించు యోచించి మేలెంచి
రా వైశ్యులందొప్పగా గొన్ని గోత్రోద్భవుల్వాలు గా రాజుతో సంధిగావించి
యక్కన్యకాదేవి నపేక్షింప లేమన్న మేలౌ దగన్ దొల్లి శ్రీ రామ దూతాంజనే
యుండు దా రామకార్యార్థమై వారిధిం దాటి యా రావణుం జేరి హో రా
మహోరామయుం చున్న యా రామకాంతం దగం గాంచి తా రాము వార్తల్ దగ

ల్లాసగాజెప్ప యా రామదుఃఖంబువారించి శ్రీ రాము సాన్నిధ్యముంజేరి సం
తుష్టిబొందింపగాలేదె నాలాగె గావింత మా రాజ మాహేంద్రముంబోయి
యా రాజుతోసంధిగావించి నీ వైశ్య సందోహముం సంతసంబొప్పగాజేయ
వానంచు వేబోయి యా సంధివార్తల్దగన్ రాజుకుంజెప్ప పుష్పంగదానంత
టన్ వారినింబిల్వసంపింపగాబోయి యా రాజు సాన్నిధ్యముంజేరి బల్వాద్రిక
ల్మీర గా బల్కి రిట్లం మనో రాజరాజేంద్ర మామాటలాలించు మీ లోకమందే
కడన్ జూడ మే శాస్త్రపంధన్ విచారించినన్ లేదుగా క్షత్రవంశంబుతో వై
శ్యవంశంబు సంబంధముల్ గాన మా కన్య మీకియ్యగా రాను యన్లైనవంశంబు
నుంభిన్నమౌసంచు నా వైశ్యబాలుర్ దగంబల్కగా రాజు నాజ్వాలహుతింమం
డునయ్యాగ్నియుంబోలి కోపించి వేదండనున్నట్టి యా దండనాధున్నిరీక్షించి శీ
ఘ్రంబుగా నీవునున్ సేనతోగూడి పెన్గొండపట్టంబుపై కేగి యుల్లోల కల్లోల
ముంజేసి యందున్న యా వైశ్యులంగొట్టి వారిండ్లలోనుండు రత్నౌఘముల్లా
ల్లలుంబోవగా జేసి వే స్త్రీలనుంబట్టి బంధించి తెమ్మంచు దానాజ్ఞగావింపగా దం
డనాధుండునున్ సేనలంగూడుచున్ చున్నంతలో వైశ్యపుత్రుల్ వగల్మీరగా దిక్కు
లుంజూచుచున్నేగి పెన్గొండయుంజొచ్చి యందున్న యా వైశ్యసంఘంబుకా
వార్తలుం దెల్పగా వారలత్యంత ఖేదంబులం బొందవే వారిలోనొక్క గో
త్రోద్భవుండైన యా కుస్మసెట్టిట్టుగా మీరు ఖేదంబులం బొందగా నేలనో
హోహా హరిశ్చంద్రుడున్ నైషధుండున్ దగన్ బాండురాజాత్మజుల్ స్త్రీల
తోగూడి కాంతారముల్జొచ్చి కష్టంబులంబొందరే మున్ను నాలాగు నన్నుంద
మంచున్ దగన్ బల్క నామాటలాలించి వేరొక్క గోత్రోద్భవుండప్పుడానిట్టు
లంజొప్పగా బల్కె నా రాజు సేనాసమూహంబుతో వచ్చి నీ పట్టణం బాక్రమిం
పంగ వే కోటవాకిళ్లనున్ మూసి బంధించి శీఘ్రంబుగా కొత్తళాలెక్కి యా
ర్భాటముల్ సేయగా రాజునుం బారిపోజేది గుజ్జెంది మీరందరుం గుందగా
నేలయంచొప్పగా బల్క నామాటకత్యంత హర్షంబునుంజెంది యా పట్టణం
బంతు నన్నున్న నా ఱెల్లనుం ఘల్లునం నవ్వగా నంతనా తండు నాలాగు గాకున్న
శీఘ్రంబుగా వీశకాల్వ్రీశగుం దుల్మరిన్ యద్ధన్ శెశేరు గుండుల్ దగన్ రాజ
సేనాసమూహంబుపై వేగవైవం, నా సేనలుం గూలవే భూమిపై యింతమా
త్రంబుకై కోచలై పారిపో నేల నన్నంతనా బిడ్డ గోత్రోద్భవుండైన సల్లయ్య

సెట్టిట్టులంచుఁదగన్ బల్కెఁ నీవట్టిటాటోటులంబోవునే రాజసేనా సమూ
హంబులీమాటలింకేలనీలోకమందుఁదగన్ గీర్తిఁ నింబొందగాఁగోరు వారం
దఱుంగూడియేబల్కెఁ నట్లొప్పగాఁజేయనౌనింకలోకంబులో జంతుజాలంబు
లుంబుట్టుటల్ జచ్చుటల్జూచియుమ్మానవుండొప్పగా జింతనుంబొంద గానేల
లోకుల్విలోకింపగాభాగ్యసంయుక్తిచేనొప్పునీ మందిరంబుల్దగన్వీడ్చి వేమో
హజాలంబులం ద్రెంచి దేహంబులంత్యాగముల్జేసికీర్తుల్దగంబొంద వేఁలౌను
నీకాయముల్ప్రాయముల్సంపదల్నిత్యమంచెప్పుడున్నమ్మగారాదు వేజుంచు
చుండంగ దామాయమైపోవునీమాయలోఁజిక్కగానేలనన్మాటలాయూగుజు
ల్విన్న వారైవగల్మీరి ఘోషింపనాఘోషమావాపవాం బప్పుడాలించితాది
వ్యదృష్టిన్నిరీక్షించి శీఘ్రంబుగావైశ్యులంజేరివారల్విసంబల్కెఁ నిట్లంచునా
దైవకృత్యంబుదప్పింపగారాదుగాపూర్వ జన్మంబులంజేసియున్నట్టికర్మం
బులుంబోవునేయూరకిట్లాగునన్ యోచనల్సేయగానేల వేరొక్కనింబూను
నిందింపగానేల వేయగ్ని కుండంబులంజాలనిర్మింపుడన్మాటలా భాస్కరా
చార్యుఁడాలించిమిన్నన్విలోకించియావైశ్యులంజూచిమానంబులంబొందిన
త్క్కతిన్నింగోరువారందరీకార్యమందొప్పగాగట్టనౌ కుండంబుల్దగన్ నిట్టికా
ర్యంబులేమొప్పగాఁజేయగాజాలమన్నావు శీఘ్రంబు సంభ్రష్టులై పొందు
వేవేగనంచొప్పగాసత్కులాచార్యుఁడుంబల్కగావారిలోఁ గొందరత్యంతకం
తందగన్ గుందిముచ్చటికిన్ రాజురానేలయీకన్యకన్ గోరగానేలయీక
న్యకై చాలయున్నట్టివారందఱుంయగ్నికుండంబులంగూలగానేలనీయూరు
గాకున్న వేరొక్కయూరాయనుండంగముంగొప్పనీదారపుత్రాములంబాసిపో
నేలనంచున్ వగన్ బల్కుచున్ లేనివేవెళ్లుచుం రండురండంచు వారాప్తులం
బిచ్చమన్ సంమలంగొంమలందిడ్డివాకిళ్లలోఁదూరి పారంగయాపొట్టిసెట్టా
క్కడాదిస్త్రీలోపొట్టయుంబట్టకాపట్టులోనుండ వారందరుంజుట్టిపట్టీడ్వగాప
క్కలుంపిక్కలుంద్రొక్కలున్పక్కలైరక్తముల్గార గాదైవమూనాఖ దిక్కె
వ్వరింకంచునచ్చోవడింబొల్చుచున్నుండ నీలాగునానూటపన్నెండుగో
త్రాలవారందరాత్రోవలంబోవగా భాస్కరాచార్యులున్నిల్చియున్నట్టిగో
త్రంబులన్ లెక్కగావించియాకన్యకాదేవితో నూటయిబ్బంద్రుగోత్రంబు
లన్ వారునుంనిల్వ దానన్నికుండంబులంద్రవ్వపెక్కంద్రు నమ్మెయ్య పనుల్స
ఘటింపంగనియోగించి వేగంబుగాబాహుగుండంబులం ద్రవ్వ ప్రసంధకాష్ఠం

బులున్నింవియాయగ్ని కుండంబులందొప్పగానగ్నింమండగాజేయసయ్య
గ్నితత్కాగంధవాహుండుద్రేకపగానంచు నుచున్నండె కుండంబులం దంతలో
నూటయిబ్బందు గోత్రంబులం వారుదా మేంచిత్తంబులం మంగళస్నానము
ల్జేసి దేదీప్యమానంబులై యొప్పు సద్రత్న భూషావిశేషంబులుం దాల్చి చిత్ర
గంధముల్పూసి వేమల్లెలుం మొల్లెలుంలోనుగాగల్గు పూదండలుం జుట్టి కేళీవి
లాసంబుగా పట్టుపుట్టంబులుం గట్టి మేళంబు తాళంబు ఢంకాసగా రాతుత్రారా
మృదంగాదులుంలోనుగాగల్గు నాపంచవాద్యధ్వనుల్మీర సంగీతముల్గాయకుల్
ల్పాడుచుండ్ గూడగాపట్టముల్ నాల్గు జాజాలలోనుత్సవంబుల్మహావేడుకల్మీ
రగా జేసి భూదాన గోదానముల్పాతిగాగల్గు దానంబులుం జేయుచుండ్ దేవదే
వుం శుభందారుమందాగుడై మీరు [illegible] పార్శ్వం జానికిన్ క్రమ్మొక్కియాయ
గ్నికుండంబులం మూడుమార్గుల్గంజుట్టి శీఘ్రంబున వచ్చి యాహవ్యవా
హున్నిరీక్షించి దండంబులపిం దవి మెల్లంచలున్నెక్కి నిల్చున్న యావైశ్యులం
వారిభార్యాసమూహంబులం జూచియక్కన్యకం జూడ దుర్గాభిజన్ముల్ లిగ
స్పష్టమైనప్పట్టునం బహ్మరుద్రాదినారాయణుల్వారిభార్యల్పలారా త్రిముఖ్యా
ష్టదిక్పాలకుల్ యక్షగంధర్వులుం దేవయానంబులం నెక్కి యాకాశమార్గం
బున వచ్చి పెన్గొండ మున్నట్టియా వైశ్యులున్నగ్నిలోజొచ్చుటల్జూచి కాకిన్ని
ముం బొందిచోద్యంబుగా జూచుచుండంగనా బాలరోషంబునన్మించియా విష్ణు
వర్ధనుడీలాగునన్ వైశ్యవంశంబులంనగ్నికుండంబులందున్ ప్రవేశింప
గాజేసెదానిప్పురంబంతకాలూని నే నిప్పుగాలేక శిషంబునుం గన్న మెచ
చ్చుగా కంచుశాపంబునున్ నిచ్చి వేగంబుగా పద్మజుం వేడియో దేవయా వైశ్య
వంశంబులం బుట్టి పెంపొందు యాకన్యకారత్నముత్కృష్టరూపంబులైనట్టి
సౌందర్యముల్గల్గగాజేసియొల్లప్పుడున్ వారికిన్ సంపదల్గల్గి వర్థిల్లగాజేయుమీ
యంచు ప్రార్థించి యిన్నాటికిన్ పిలోకించి జేజేలకున్ మ్రొక్కి తానగ్నికుండంబు
లోజొచ్చెనక్కాలమందొప్పగా యీరువైశ్యాగ్నికుండంబులం ప్రవేశిం
చగానగ్నియున్ జల్లనై యుండెనక్కుండములాపసవ్యంబులుం బొంది
మంచూకమత్స్యాదులై వారిచారంబులుం గల్గి శీతోదకంబుల్గ యుండుట
జూచి యా వైశ్యులయ్యగ్ని దేవుం దగన్గూడి ప్రార్థించిరో దేవమాకీతుండ్

ంపూయగాజేసియీలాగునన్నుండుటల్ న్యాయమా వేగ భస్మంబులౌన
ట్లుగా జేయుమంచున్ మహాభక్తితో నమ్రులై వేడనక్కాలమం దేరికింగానరా
కుండనయ్యగ్ని దేవుండు నా పద్మజుంగాంచియీ కారణం బేమియన్నంతనా
బ్రహ్మ తత్పూర్వవృత్తాంత మిట్లొప్పగా జెప్పెమున్ సోమకాంతుండనా నొప్పు
ను వైశ్యుడున్ పుత్రులన్నూర్గ్వురన్ నొక్క పుత్రిందగన్ గాంచె నందొప్ప
గా వామనేత్రాభిధానంబు సన్మించు యా కన్యకారత్నముల్ బౌధయై చాల
సౌందర్యమున్ గ్రాలి వేనాటిబోటుల్ సునుంగొల్వ కేళీవనంబందు నన్నాడుచున్నుం
డనా తోటకుం జిత్రకంఠుండనా నొప్పు గంధర్వరాజొక్క డచ్చి యక్కన్య
న్ గాని చాతుర్యలీలావిలాస బులుం జూచి దానిట్టి కాంతారత్నింగాన నెందుం
ను మోహంబునం జెంది యిట్లంచు భావించె నీకన్యకం బొందలేకున్న నీ మోహ
తాపంబునా కెట్లుగాదీరు నీ లేమనుం నే నెడంబాయలేనంచు యా భామ వె
న్వెంటదా నేగి యా కాంతకుం డిందగన్ గాంచి యా కన్యక న్నేడు గానిచ్చెదన్
బొమ్మటంచొప్పగా బల్క పట్మాకు చిత్రిప్పించి నేనిచ్చినాట నామించి యా చి
త్రకంఠుండు కామానలజ్వాలలం గ్రాగి వెన్కగ్గి యిట్లంచు శాపమున్నిచ్చె మీ
పుత్రికా పుత్రులుం మీకు భూలోకమం దుందగన్ వైశ్యవంశంబులం మానవా
కారముల్పొంది జన్మించి యా మీదటన్ గొంతకాలంబు పోనగ్ని కుండంబు
లం భస్మమై పోయి కైలాసముం దప్పదంచున్ పిసంబల్క నాలోన తా సోమకాం
తుండు దా చిత్రకంఠున్ని రీక్షించి వేగ త్వదేలోకంబులో నెప్డునేన్ రాజనై పుట్టి
భూపాలనం బొప్పగా జేయు కాలంబునన్ వేగమోహంబు చేజా గా నిందితా
పంబునం జత్తువీమాటయున్ దప్పదంచున్ దగన్ మాకు శాపంబు నింజాలగా
నిచ్చె నా చిత్రకంఠుండు దా రాజమాహేంద్రమన్ పట్టణంబందునన్ శ్రేష్ఠగా
ఖ్య చేమింపజన్మించె నా సోమకాంతుండు తద్భార్యయుం కుసుమ సెట్టెంచునుం
కుసుమగంధీయనం బుట్టి గాం వామనేత్రాభిధానంబు చేనొప్పియున్నట్టి యా క
న్య దా వాసవాంబై భువింబుట్టెనం చొప్పగా బూర్వవృత్తాంత మయ్యగ్నితో
బ్రహ్మయుం జెప్పనయ్యగ్నిదేవుండు యాలించి గుండంబులం దాపముల్లల్ల
గా జేసి మిన్నంటు మంటల్ దగంగల్గగా జేసి యా వైశ్యవంశంబులం భస్మముల్పే
యుగా నాకలోకంబునందుండు యా దేవతౌఘంబులుం బుష్పవర్షంబున
ష్కలంపగా నాటయుల్పంద్రుగోత్రంబులం వారినుం దివ్యదేహంబులుం

దార్చివే దేవయానంబుల నెక్కి రంభాది దేవాంగనల్ వేడ్క నాడంగ గంధ
ర్వముఖ్యుల్ మనోజ్ఞగానముల్ సేయ కైలాసమందొప్పగా శంభుసాన్నిధ్యమున్ జేరి
కావాసవాంబాభిధానంబునన్ గామించుచు న్యా కన్యకాదేవి చిద్రూపియై దేవసం
స్తూయమానాత్మ చారిత్రయై వైశ్యవంశంబులుం గొల్వగా వారికిం జాలవం
శాధి దైవంబువై పూజలం బొందుచున్నాడె తత్కాలమందొప్పగా విష్ణువర్ధ
ఖ్యుడన్ రాజు పెన్గొండకుం బోవనుద్యుక్తుడై యుండి యా రాత్రి నిద్రింపగా
నిద్రలో చాల భీతిన్ దగన్ బొందగా భీకరాకారమొక్క భూతంబు హస్తం
బునం దండమున్ బూని దన్నొప్పగా మోది రక్తంబులుం గారుచున్నుండున
ట్లొప్పనొప్పించుచున్నట్లుగా స్వప్నముం గాంచి యా వేకువన్ లేచి సైన్యంబు
లం గూడి పెన్గొండయుం జేరి దాఘాస్తిపై నెక్కి యా వీధిలో వచ్చుచున్నుండ
గా రాజు శీర్షంబు వేభిన్నమై గూలుటన్ జూచి యా రాజభృత్యుల్ ద్విగుజ్జెంది వే
పల్లకిన్నుంచి యా రాజపీనుంగునుం రాజమాహేంద్రమున్ జేర్చగా రాజపు
త్రుండునౌ రాజరాజేంద్రుడున్ దండ్రికిన్నొప్పగా నగ్ని సంస్కారముం జేసి
యామీదటన్ పైతృకాదిక్రియల్ జేసియున్నంతటన్ దేశదేశంబులందుండు
రాజాధిరాజుల్ గనన్ గూడి యా రాజుకుం బట్టముం గట్ట భూపాలకుండై ప్రజా
పాలనం బొప్పగా జేయుచున్నుండి దానొక్క నాడొప్ప పెన్గొండకున్ వచ్చి యా
వైశ్యసంఘంబులం వేగ రావించి మర్యాదలుం మీరగా జేసి కూచోని యో
గించి మన్నించి తా వారితో నిట్లుగా బల్కె మా తండ్రిమున్ జేసియున్నట్టిదు
ర్మార్గ వృత్తుల్ మదిన్ మీరలున్ నెంచగా వద్దు మా తండ్రి దూషించగా వద్ద
టంచొప్ప సన్మానముల్ జేసి యవ్వాసవాంబానుజుండౌ విరూపాక్షునిం బిల్వ
గా బంచి యా వైశ్యపట్టంబులం దొప్పగా నుండు కోమట్ల కెల్లం బగన్ సెట్టిపట్టం
బునుం గట్టియా తండు లోకంబులో వైశ్య వర్గంబు కెల్లం దగన్ సెట్టియం
చొప్పగా చాటగా బంచెనం దొప్పగా నూట యిబ్బంద్రు గోత్రంబులం
దొక్క గోత్రంబునన్ సంఘుతేదయ్యె నూటొక్క గోత్రంబులం వారునుం గా
శికిం బోవగా రాజు చేనాజ్ఞ యుం జెంది ముందగ్ని కుండంబులం భస్మమైనట్టి
యా వైశ్య సంఘంబు నస్థుల్ దగం గొంచు వే కాశికిం జేరి కాశీపురాధీశుడౌ
విశ్వనాథున్ని రీక్షించి యా యన్నపూర్ణాన్ని కాలాటనిం జూచి సాష్టాంగదం
డ ప్రణామంబులుం జేసి యా గంగయందస్థులం గల్పి స్నానంబులుం జేసి యుం

[illegible] జేసి [illegible] దొప్ప [illegible] పిత్రులకు [illegible] పిండ[illegible] దానంబు లుం[illegible] దానంబులుం ధర్మముల్ జే[illegible] శ్రీ[illegible] [illegible] లోనుంచి [illegible] లింగంబులం [illegible] కావిళ్ల [illegible] గంగా [illegible] వచ్చుచున్న [illegible] [illegible] పచ్చు [illegible] దేహములు [illegible] వాహంబులం [illegible] పాద[illegible]బులు [illegible] కోటి [illegible] వగా లేక యూప [illegible] లం [illegible] జంగాల [illegible] [illegible] వారెందరో [illegible] మ్యముల్ సేయుగా మెచ్చి యా [illegible] శ్వర్యలుం [illegible] [illegible] కామూపమా [illegible] బులం [illegible] యుండుం [illegible] నుం వారికిం [illegible] గోత్రో [illegible] [illegible] బునుం జేరి శ్రీ[illegible] గర్భ [illegible] లం [illegible] మెప్పుగ [illegible] మ్మత్రి [illegible] లేక [illegible] ప్రతిష్ఠిం[illegible] [illegible] నాం [illegible] [illegible] [illegible] జలుం జేయుచున్న [illegible] కన్య [illegible] [illegible] దేశ దేశంబుల [illegible] పట్టంబునకా వైశ్యపాలం బుల [illegible] [illegible] జేసి యా వైశ్యులు పిల[illegible] చున్నందు ప్రాణావి[illegible] సంబులం ద్వ[illegible] వారి కోమట్లు [illegible] [illegible] దేవా [illegible] చెందగా [illegible] మెప్పి[illegible] [illegible] పుర[illegible] రంబు[illegible] [illegible] సత్యంబు [illegible] దొప్పగు [illegible] [illegible] బునం [illegible] గోత్రోద్భవులై [illegible] బులు [illegible] [illegible] గోత్ర[illegible] [illegible] మించు కోల్లా[illegible] ద్భవు [illegible] ము [illegible] ధర్మ [illegible] వృద్ధి నొందింపగా జేసి [illegible] బొప్ప [illegible] వేగ [illegible] బం [illegible] విగ్రహంబొప్పగా వించి వేభ [illegible] ప్రసింహాసన[illegible] బందు నేంచేశు [illegible] సంప్రోక్షణంబుగా [illegible] జేసి [illegible] [illegible] కాములం [illegible] పీతాంబరం బొప్పగా గట్టి [illegible] [illegible] పై [illegible] మాణిక్య [illegible] లంకృతం జేసి [illegible] [illegible] జేసి [illegible] [illegible] [illegible] పుష్పా[illegible]

శ్రీ కన్యకాపరమేశ్వరీదండకము

[illegible]

శ్రీ కన్యకాపరమేశ్వరీదండకము.

సంపూర్ణము